ప్రజాశక్తి
సోమవారం 27 జనవరి 2025
5
శ్రీకాకుళం

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

ఎచ్చెర్లలో ఎన్‌టిఆర్ నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికార కేంద్రం (మహిళా ప్రాంగణం)లో మహిళలకు అసిస్టెంట్ బ్యూరో థెరపిస్టు, టైలరింగ్ కోర్సుల్లో ఇస్తున్న శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేంద్రం జిల్లా మేనేజర్ విమల ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్టుకు పదో తరగతి, టైలరింగ్ కోర్సుకు ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత సాధించి, 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు గల మహిళలు వీటికి అర్హులన్నారు. ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. డేస్ కాలర్‌కు శిక్షణ కాలానికి రూ.వెయ్యి రవాణా ఖర్చులుగా చెలిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 994830183, 7416764419 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ప్రగతికి పది సూత్రాల విజన్

- అన్ని రంగాల్లో జిల్లాను అగ్ర స్థానంలో నిలుపుతాం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు
- 264 మందికి ప్రశంసాపత్రాలు
- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి / అర్బన్

ఉద్యోగ, ఉపాధి కల్పనతో పాటు రైతుల ఆదాయం పెంపు, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి తదితర పది సూత్రాలతో జిల్లా ప్రగతికి విజన్ అమలు చేయనున్నామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. తొలుత పతాకావిష్కరణ చేసి సాయుధ పోలీసు దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో ఖరీఫ్‌లో 3.87 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేయగా, రబీలో ఇప్పటివరకు 1,00,708 లక్షల ఎకరాల్లో పంటలను వేశారని చెప్పారు. ఖరీఫ్‌లో 79,385 మంది రైతుల నుంచి 4.03 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. 2024-25 రబీలో పంట రుణాల కింద రూ.877 కోట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికను వినియోగించుకుని 21,200 ఎకరాల్లో మందులు, ఎరువుల పిచికారీ చేశామని చెప్పారు. డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇచ్చి 80 శాతం సబ్సిడీతో 40 డ్రోన్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ప్రతి ఎకరాకూ సాగు నీరందిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. వంశధార, నాగావళి నదుల అనుసంధానం పనులను మార్చి 2026 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. హిరమండలం రిజర్వాయర్ ఎత్తిపోతల పథకాన్ని ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు.

ఉద్యానశాఖ ద్వారా రూ.16.34 కోట్ల సాయం

ఉద్యానశాఖలో కలెక్షన్ పాయింట్, సార్టింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ యూనిట్లు, సౌరశక్తితో నడిచే శీతల గదుల నిర్మాణానికి ఎఫ్‌పిఒ సంఘాలకు 75 శాతం రాయితీ అందిస్తున్నామని చెప్పారు. ఉద్యానశాఖ ద్వారా పలు పథకాల కింద రూ.16.34 కోట్ల సాయమందించామని తెలిపారు.

త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్‌పి మహేశ్వరరెడ్డి

గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

రూ.రెండు కోట్లతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు

ఉపాధి హామీ నిధులతో చేపలను ఎండబెట్టేందుకు రూ.రెండు కోట్ల విలువ గల వంద సిమెంట్ ప్లాట్‌ఫారాలు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను నిర్మించామని చెప్పారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం, ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో 492 చెరువుల్లో రూ.28.30 లక్షల విలువ గల 22.29 లక్షల చేప పిల్లలను ఉచితంగా సరఫరా చేశామని చెప్పారు. పశుబీమా పథకం ద్వారా మృత్యువాత పడిన పశువులకు సంబంధించి 372 మంది పాడి రైతులకు పరిహారం అందించామని తెలిపారు.

జల్ జీవన్ ద్వారా 2,22,514 గృహాలకు తాగునీరు

జిల్లాలో జల్ జీవన్ మిషన్ ద్వారా 5,38,658 గృహాలకు గానూ ఇప్పటివరకు 2,22,514 ఇళ్లకు తాగునీటి సౌకర్యం కల్పించామని చెప్పారు. అన్ని పంచాయతీలు మల విసర్జన రహిత ప్రాంతాల లక్ష్యాన్ని చేరుకున్నాయని, ఒడిఎఫ్ ప్లస్ కార్యక్రమాలు ప్రగతిలో ఉన్నాయని తెలిపారు.

మహిళా సంఘాలకు రూ.1046.52 కోట్ల రుణాలు

జిల్లాలోని 49,100 స్వయం సహాయక సంఘాలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా రూ.1046.52 రుణాలు అందించామని చెప్పారు. ఉమెన్ లెడ్ పథకం కింద ఈ ఏడాది 2,448 మంది లబ్ధిదారులకు జీవనోపాధి కల్పించనున్నామని చెప్పారు. జిల్లాలో దీపం-2 పథకం కింద 3.80 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి చేకూరిందని చెప్పారు.

ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా వృత్తి శిక్షణా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.172.33 కోట్లతో 5,136 యూనిట్లను స్థాపించి 15,947 మందికి ఉపాధి కల్పించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్కిల్ హబ్స్, ఇఎస్‌పి సెంటర్ల ద్వారా 4,530 మందికి ఉపాధి కల్పించామని చెప్పారు. జాబ్‌మేళాలు నిర్వహించి పలు ప్రైవేట్ సంస్థల ద్వారా 1818 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. సంతబొమ్మాళి మండలం మూలపేటలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణంలో ఉందని, జిల్లాకు విమానాశ్రయం వస్తుందని చెప్పారు.

పనిదినాల కల్పనలో రాష్ట్రంలోనే ప్రథమం

ఉపాధి హామీలో 3.27 లక్షల కుటుంబాల్లోని 4.74 మంది కూలీలకు పని కల్పిస్తున్నామన్నారు. కూలీలకు 168.85 లక్షల పని దినాల కల్పనలో రాష్ట్రంలోనే శ్రీకాకుళం ప్రథమ స్థానం ఉందని చెప్పారు. మెటీరియల్, వేజ్ కాంపొనెంట్ రూపంలో రూ.521.23 కోట్లను ఖర్చు చేసి జిల్లా ద్వితీయ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో పల్లె పండగ కార్యక్రమం కింద సిసి రోడ్లు, తారు రోడ్లు, కాలువలు వంటి మొత్తం రూ.428.01 కోట్ల విలువైన 3,961 పనులు జరుగుతున్నాయని చెప్పారు.

రూ.31 కోట్లతో రోడ్ల మరమ్మతులు

జిల్లాలో 938 కి.మీ మేర రహదారుల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.31 కోట్లను కేటాయించిందని చెప్పారు. ఫిబ్రవరి లోగా పూర్తి చేస్తామని చెప్పారు. భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో సభలు నిర్వహించి 46,669 దరఖాస్తులను స్వీకరించామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సర్వే

ఫీడర్ లెవల్ పోలరైజేషన్ కింద తొమ్మిది సబ్‌స్టేషన్లలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు 223 ఎకరాలు సర్వే చేశామని చెప్పారు. ప్రధానమంత్రి కుసుమ పథకం కింద వ్యవసాయ బోర్లకు విద్యుత్ అందించనున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు 445 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ద్వితీయ బహుమతి పొందిన న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

కలెక్టర్ దంపతులకు సత్కారం

ఓటరు నమోదు ప్రక్రియలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ఇటీవల అవార్డు అందుకున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ దంపతులను ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి సత్కరించారు. వారికి శాలువ కప్పి జ్ఞాపికను అందించారు.

264 మందికి ప్రశంసాపత్రాలు

అత్యుత్తమ సేవలందించిన ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలకు చెందిన 264 మందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. వీరిలో 81 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 261 మందికి ఇచ్చారు. వీరితో పాటు మూడు స్వచ్ఛంద సంస్థల నుంచి ఒక్కొక్కరికి ప్రశంసాపత్రాలు అందించారు.

స్టాల్స్ సందర్శన

వ్యవసాయ, పశుసంవర్థక, మత్స్యశాఖ, పట్టు పరిశ్రమలు, ఉద్యాన శాఖ, ఇపిడిసిఎల్, మెప్మా, వైద్యారోగ్యశాఖ, విద్య, అటవీ, మహిళ, శిశు అభివృద్ధి సంస్థ, ఎపిఎంఐపి, డిఆర్‌డిఎ తదితర ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను తిలకించారు. అనంతరం పలు శాఖల సంక్షేమ, అభివృద్ధి పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. వేడుకల్లో జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, కెఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, అదనపు ఎస్‌పి కె.వి రమణ, ఆర్‌డిఒ సాయి ప్రత్యూష, డిఎస్‌పి వివేకానంద, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రగతిని చాటి చెప్పిన శకటాలు

జిల్లా ప్రగతిని చాటి చెప్పే రీతిలో అలంకరించిన పలు ప్రభుత్వ శాఖల శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ, పట్టుపరిశ్రమల, పౌరసరఫరాలు, గృహనిర్మాణ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, విద్య, వైద్యారోగ్య, 104, 108, డిఆర్‌డిఎ, ఆర్‌డబ్ల్యుఎస్, జలవనరులు, జలజీవన్ మిషన్, ఇపిడిసిఎల్, డ్వామా, నగరపాలక సంస్థ, అన్న క్యాంటీన్, స్త్రీ శిశు సంక్షేమశాఖ, విపత్తులు, అగ్నిమాపక శాఖల శకటాలను ప్రదర్శించారు. శకటాల ప్రదర్శనలో ఇపిడిసిఎల్ శకటానికి ప్రథమ స్థానం, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ద్వితీయ స్థానం, డ్వామా తృతీయ స్థానం దక్కించుకున్నాయి.

ప్రథమ బహుమతి పొందిన ఐసిడిఎస్ శకటం

స్వాతంత్ర్య సమరయోధులకు సత్కారం

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను ఎస్‌పి కెవి మహేశ్వరరెడ్డి, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎమ్మెల్యే గొండు శంకర్ కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కోటబొమ్మాళి మండలం చిట్టివలసకు చెందిన కూరాకుల జయలక్ష్మి, తిలారుకు చెందిన మంత్రి అప్పలరామయ్య, కొత్తపేటకు చెందిన వైశ్యరాజు నర్సింగరాజు, పోలాకి మండలం అంపలాంకు చెందిన నల్లన కృష్ణవేణికి జ్ఞాపికలను అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. దేశభక్తిని మేళవిస్తూ సాగిన నృత్యాలు ఉత్తేజం నింపాయి. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు నృత్యాలు, నృత్య రూపకాలు ప్రదర్శించారు. గార కెజిబివి విద్యార్థుల ప్రదర్శనకు మొదటి బహుమతి, న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శనకు ద్వితీయ స్థానం దక్కింది. శ్రీకాకుళం నగరంలోని ఐటిడిఎ పోస్ట్‌మెట్రిక్ బాలికల హాస్టల్ విద్యార్థుల ప్రదర్శించిన థింసా నృత్యానికి తతీయ స్థానం వచ్చింది.

ప్రథమ బహుమతి పొందిన గార కెజిబివి విద్యార్థుల ప్రదర్శన

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేశవ్యాప్తంగా పెద్ద వ్యవస్థగా ఉన్న పోస్టల్ శాఖలో దశల వారీగా విభాగాల వారీ ప్రయివేటీకరణ చర్యలకు ప్రభుత్వం పూనుకుని, ఆ విధానాలను ప్రశ్నిస్తున్న కారణంగా పోస్టల్ శాఖలో పెద్ద యూనియన్‌గా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ గుర్తింపును రద్దు చేసిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.గణపతిరావు అన్నారు. నగరంలోని న్యూకాలనీలో ఉన్న భవనంలో పోస్టల్ ఉద్యోగుల సంఘం ఆదినారాయణ అధ్యక్షతన ఆదివారం పోస్టల్ ఉద్యోగుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా పోస్టల్ ఉద్యోగుల ఉద్యమానికి తోడ్పాటు అందిస్తూ ఇటీవల మృతి చెందిన వి.జి.కె మూర్తి చిత్రప టానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని అన్నారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ గుర్తింపును రద్దు చేయడం అప్రజాస్వామికమన్నారు. తపాలాశాఖలో ప్రయివేటీకరణ విధానాలను వేగవంతం చేసేందుకు ఇటువంటి చర్యలను పాలకులు ప్రోత్సహిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, తపాలా యాజమాన్యాలు తీసుకుంటున్న చర్యలను నిరశిస్తూ సాగిస్తున్న ఉద్యమంలో ఇతర సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తపాలా పెన్షనర్ల సంఘ యకులు జ్యోతీశ్వరరావు, సింహాచలం, ఉద్యోగుల సంఘ నాయకులు యు.వి.రమణ, వెంకటేశ్వర్లు, బాబూరావు, శ్రీరామ్మూర్తి, నందికేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గణపతిరావు

నల్ల చట్టాల్లోని విధానాలతోనే కొత్త చట్టాలు

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఢిల్లీలో 13 నెలల పాటు సాగిన రైతు ఉద్యమానికి తలొంచి రద్దు చేసిన నల్ల చట్టాల్లోని విధానాలనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తిరిగి కొత్త చట్టాలుగా తీసుకొస్తోందని రైతు, కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన నగరంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏడు రోడ్ల కూడలి నుంచి ప్రారంభమైన ర్యాలీ జి.టి రోడ్డు, సూర్యమహల్ కూడలి మీదుగా రామలక్ష్మణ కూడలి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన సహకార, వ్యవసాయ సాంకేతిక చట్టాలు రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా మార్చే విధంగా ఉన్నాయన్నారు. సహకార చట్టంలో చేసిన మార్పుల వల్ల సహకార పరపతి సంఘాలు, పాడి సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలను కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మార్చే లక్ష్యంగా ఉన్నాయని విమర్శించారు. నూతనంగా జారీ చేసిన వ్యవసాయ మార్కెట్ల జాతీయ విధానం వ్యవసాయాధారిత పరిశ్రమ అధిపతులు, ఎగుమతి, దిగుమతిదారులు, విదేశీ వ్యాపారులు, రైతుల పంటలను స్వేచ్ఛగా కొనుగోలు చేయడం, నిల్వ చేసుకోవడం, ఎగుమతి చేసుకోవడానికి అనుకూలంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి తూట్లు పొడుస్తోందని విమర్శించారు. విద్యుత్ సవరణ చట్టం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు పూనుకుందన్నారు. రైతులు కోరుతున్న మద్దతు ధరల గ్యారంటీ చట్టం, రైతులు, వ్యవసాయ కార్మికుల రుణ విముక్తి చట్టం, ఆహార భద్రత చట్టం కొనసాగింపు, ఉపాధి హామీ విస్తరణ, కౌలు రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాటాలు తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, ఉద్యోగులు, కార్మికులు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. ర్యాలీలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సింహాచలం, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెలమల రమణ, పి.ప్రసాదరావు, పెన్షనర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం..ఆదినారాయణ మూర్తి, జన విజ్ఞాన వేదిక నాయకులు కొత్తకోట అప్పారావు, సిఐటియు నాయకులు ఎన్.వి రమణ, అల్లు సత్యనారాయణ, ఎన్.గణపతి, కె.సూరయ్య, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీపాన వెంకటరావు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అత్యుత్తమ సేవలు అందించిన పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మందికి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రశంసా పత్రాలను అందజేశారు.

భారతీ సౌజన్య, సుధాకర్, కిరణ్‌కుమార్, సాయిప్రత్యూష, రామారావు, డా.సుధీర్, సత్యనారాయణ, శాంతిశ్రీ

ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పద్మావతి, రమణ, ధర్మారావు, ప్రవల్లికాప్రియ, ఉదయలక్ష్మి, బి.వి రమణ, ఎన్.ఎల్.నాయుడు, సౌమ్య, మాధవి, సుధ, రాజశేఖర్, వెంకటరావు, చంద్రశేఖర్, గోపాల్, కృష్ణచైతన్య, అప్పారావు, నీలకంఠం, గోవింద్, ప్రసన్నకుమార్, బాలకృష్ణ, కిరణ్‌కుమార్, సుగుణవతి, జోగినాయుడు, అయ్యప్ప, రామకృష్ణ, వెంకటరమణ, సుధాకర్, రాజారావు, రాజేశ్వరరావు, సూర్యనారాయణ, లక్ష్మణరావు, రంగమణి, పద్మావతి, శాంతకుమారి, కళ్యాణచక్రవర్తి, శ్రీధర్‌పాత్రో, జగన్నాయకులు, వాసుదేవరావు, సన్యాసిరావు, నారాయణ

పేరు మార్పు

నేను కప్ప ఆరంబ రెడ్డి S/o కప్ప బాలాజీ రెడ్డి, డోర్. నెం. 13-5-28 పప్పుల వీధి, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా- 532312, ఆంధ్రప్రదేశ్.
నా పేరు కప్ప హేరంబ రెడ్డి (పాత పేరు) నుండి కప్ప ఆరంబ రెడ్డి (కొత్త పేరు)గా మార్చడం. ఇక నుండి నన్ను కప్ప ఆరంబ రెడ్డి (కొత్త పేరు) గా పిలువగలరు.

ఆమదాలవలస పురపాలక సంఘం

రేఖా నెం.770/2024-ఇ1, **ఇ - ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు** తేది:25-01-2025

ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో ఈ దిగువ తెలిపిన పనులకు ఇ - ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

15వ ఆర్థిక సంఘ నిధులు పనుల సంఖ్య :	18	అంచనా కాంట్రాక్ట్ విలువ: 1,20,75,402/-
డెవలప్మెంటల్ చార్జీస్ నిధులు :	01	అంచనా కాంట్రాక్ట్ విలువ: 19,03,331/-

బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేయుటకు ప్రారంభ తేది	27-01-2025 ఉ॥11.00 గం॥లకు
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేయుటకు ఆఖరు తేది	10-02-2025 మ॥ 1.00 గం॥లకు
బిడ్ స్వీకరించుటకు ఆఖరు తేది	10-02-2025 మ॥ 3.00 గం॥లకు
బిడ్ తెరుచు తేది	10-02-2025 సా॥ 4.00 గం॥ లకు

ఇతర వివరములకు ఆఫీసు పనివేళల్లో సంబంధిత విభాగ అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చును.

కమీషనరు
ఆమదాలవలస పురపాలక సంఘం

గ్రామపంచాయతి కార్యాలయం, పొందూరు.

టెండరు ప్రకటన

రేఖా నెం.07/2025, తే:24-01-2025ది

శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం, పొందూరు గ్రామ పంచాయతినకు ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు-1 నందు తెల్పిన సామాగ్రిని సప్లై చేయుటకు గాను తే:01-02-2025ది ఉదయం గం.11-00 నుండి మధ్యాహ్నం గం.01-00 వరకు ఈ గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద యీ దిగువ సంతకం దారునిచే గాని లేదా వారి అనుమతి పొందిన ఇతర ఉద్యోగిచే గాని సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. టెండర్ దారులు టెండర్ ధరావత్తు చెల్లించి, టెండర్ షరతులకు లోబడి మాత్రమే టెండర్లలో పాల్గొనవలెను. స్వీకరించబడిన టెండర్లను అదే రోజు మధ్యాహ్నం గం. 02-00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును.

షెడ్యూలు-1

వ. నెం.	సప్లై చేయవలసిన సామగ్రి వివరములు	సప్లై చేయవలసిన కాలము	చెల్లించవలసిన ధరావత్తు
01)	ఈ గ్రామ పంచాయతీ యొక్క రెండు ప్రజారోగ్య పారిశుద్ధ్య ట్రాక్టర్ తొట్టెలు పాడైనందున సదరు పాడైన తొట్టెల సామగ్రి మినహాయించి నూతన తొట్టెలు తయారు చేసి బిగించి అప్పగించుటకు.	15 దినములు	రూ.1,000-00
02)	ఈ గ్రామ పంచాయతీ ప్రజారోగ్య పారిశుద్ధ్య ట్రాక్టర్ Mahindra B275DI ఇంజన్ ఓపెన్ చేసి పూర్తి స్థాయిలో రిపేరు చేయుటకు	15 దినములు	రూ. 1,000-00

టెండర్లను ఎట్టి కారణము చూపిగాని, చూపకుండా గాని, వాయిదా వేయుటకు గాని, తిరస్కరించుటకు గాని పూర్తి అధికారం యీ గ్రామ పంచాయతీ నకు మరియు అందులకు సంబంధించిన అధికారులదై యుండును. పూర్తి షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయ పని వేళలయందు అడిగి తెలుసుకోవలెను.

సం//-కె. మోహన్ బాబు, కార్యనిర్వహణాధికారి
(పంచాయతి కార్యదర్శి) గ్రామ పంచాయతి, పొందూరు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

శ్రీకాకుళం అర్బన్ : జెండాను ఎగురవేస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

పలాస : జెండాను ఎగురవేస్తున్న ఆర్‌డిఒ వెంకటేష్

కొత్తూరు : ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న తహశీల్దార్

పొందూరు : కోర్టులో జెండాను ఎగురవేస్తున్న జడ్జి జ్యోత్స్న

సోంపేట: జెండా ఎగురవేస్తున్న జడ్జి కిశోర్‌బాబు

టెక్కలి : పతాకాన్ని ప్రదర్శిస్తున్న ఓక్లాండ్ విద్యార్థులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడాయి. కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాఖ ఎగురవేశారు. ముందుగా జాతిపిత మమాత్మగాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రిజర్వ్ పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో సిఇఒ శ్రీధర్ రాజా, జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద డిఇఒ తిరుమల చైతన్య, డిసిసిబి కార్యాలయం ఆవరణలో సిఇఒ ప్రసాద్, నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కమిషనర్ ప్రసాదరావు, జిల్ల గ్రంథాలయంలో కార్యదర్శి కుమార్‌రాజు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ దక్షిణామూర్తి, హెల్తాఫీసర్ డాక్టర్ సుధీర్ పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేశారు.

టిడిపి కార్యాలయంలో...

నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న టిడిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. నగర పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో...

ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో డిసిసి అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి జాతీయ జెండాను ఎగుర వేశారు. ముందుగా జాతీయ నాయకుల విగ్రహాలకు నివాళ్లర్పించారు.

కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ ఎంపిపి పాఠశాల వద్ద ప్రభుత్వ విప్ అశోక్ గౌరవ వందనం స్వీకరించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ మురళీమోహన్, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రవివర్మ అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జెండా వందనం చేశారు.

పోలాకి : మండలంలోని మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ జి.రంజిత్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ జి.రవికుమార్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం.సురేష్‌కుమార్, వెలుగు కార్యాలయంలో ఎపిఎం జి.రాజారావు, సచివాలయాలలో సర్పంచ్ మజ్జి రమణమ్మ, ఆస్పత్రిలో వైద్యులు శ్రీనాథ్, ఎపి మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

టెక్కలి రూరల్ : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఛైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. డీన్లు డాక్టర్ డి.విష్ణుమూర్తి, డాక్టర్ ఎం. మన్మథ రావు, డాక్టర్ బి.వి.రమణ, డాక్టర్ డి.శ్రీరాములు, హెచ్‌ఒడిలు డాక్టర్ శ్రీహరి, డాక్టర్ డి.విజయకుమార్ పాల్గొన్నారు.

నౌపడ : సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మెరుగు రాజేశ్వరి ఆధ్వర్యాన గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సంతబొమ్మాళి, నౌపడ పోలీస్ స్టేషన్ల వద్ద ఎస్ఐలు సింహాచలం, నారాయణస్వామి, నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ భీమేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం భానుప్రకాష్, గోపాలపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం చైతన్య పతకావిష్కరణ చేశారు.

కోటబొమ్మాళి: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు పాల్గొన్నారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ జడ్జి బి.పి.ఆర్. ప్రసన్నలత, టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు బోయిన రమేష్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సత్యనారాయణలు జాతీయ జెండాను ఎగురవేశారు.

టెక్కలి : స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి జె.శ్రీనివాసరావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద దిలీప్‌చక్రవర్తి, రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం వద్ద శేఖర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఫర్హానా గోవిందమ్మ, జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ కె.కిరణ్మయి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ వద్ద ప్రధానోపాధ్యాయులు డి.నాగభూషణం, బాలికోన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఆదర్శ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ నౌపడ సింహాచలం, ఆమ్మఒడి పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ బరాటం శ్రీనివాసరావు, టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు బగాది శేషగిరి, జనసేన కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, టిడిపి ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు, ప్రణవి విద్యాసంస్థల వద్ద కరస్పాండెంట్ డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, నర్సింగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు డొంకాన పాపారావు, బిఎస్‌జెఆర్ విద్యా సంస్థల వద్ద కరస్పాండెంట్ కోత మురళీధర్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

రవీంద్రభారతి పాఠశాల్లో నిర్వహించిన ఆవిష్కరణలో వైద్యులు లక్ష్మణరావు, పతాకాన్ని ఆవిష్కరించగా, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ, డీన్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు: స్థానిక ఓక్లాండ్ అంతర్జాతీయ పాఠశాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థుల ఆధ్వర్యాన జాతీయపతాకం ప్రదర్శన చేపట్టారు. పాఠశాల ఆవరణ నుంచి ఇందిరాగాంధీ కూడలి వరకు నిర్వహించిన ఈ ప్రదర్శన పలువురుని అలరించి, ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ మళ్లా మధులత ఆధ్వర్యాన చేపట్టిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఎన్.రమేష్ నాయుడు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సీతారామయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ బి.నిహార్ జెండాలను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి పాల్గొన్నారు. కొత్తపేటలో గీత గణపతిరావు ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రతిభా పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉదయ్‌కుమార్, కొత్తపేట సర్పంచ్ శ్రీను, ఎంపిటిసి బమ్మిడి మోహనరావు, హెచ్ఎం ఉమారావు పాల్గొన్నారు.

సోంపేట : స్థానిక కోర్టు వద్ద జడ్జి కె.కిషోర్‌బాబు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఈశ్వరమ్మ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశ్దీలార్ అప్పలస్వామి, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ మంగరాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కంచిలి : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ తిరుమలరావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ అండ రమేష్‌కుమార్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పేరినాయుడు జెండాలను ఎగురవేశారు.

నందిగాం : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.సోమేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ టి.రాజారావు, పశు వైద్య అసిస్టెంట్ సహాయ సంచాలకులు కార్యాలయం వద్ద ఎడి ఎం.రవికృష్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి అనిత కుమారి, ఆలయం వద్ద గ్రంథాలయ అధికారి కిరణ్ కుమార్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

మెళియాపుట్టి: మండలంలో పలుచోట్ల గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ బడే పాపారావు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ పిన్నింటి రమేష్ బాబు, ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం. పద్మనాభరావు జెండా ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లు ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ బహుమతులు అందజేశారు.

కొత్తూరు: గణతంత్ర్య దినోత్సవ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రవిచంద్ర, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి ఎస్.మణి, ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒ బసవ రాంబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బి.రవికుమార్, ఉన్నత పాఠశాలలో హెచ్ఎం గోవిందరావు, వెంకటేశ్వర ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో కృష్ణారావు, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి టి.ఇందిరా జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సి ఎస్‌డిటి సిహెచ్ భీమారావు, సర్వేయర్ రెడ్డి గురవయ్య, ఆర్ఐ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉత్తమ అధికారులుగా తిరుపతిరావు, ఎం.మహేందర్, పి.గిరీష్ కుమార్, డి. వెంకట్రావులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

మందస: మందస మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ సూర్యానారాయణ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, మండల పరిషత్ ఎఒ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాదరావు, ఎంపిడిఒ ఈశ్వరరావు, సిఐ అవతారం, ఎస్ఐ చిరంజీవి, ఎంఇఒ త్రినాథరావు, అధికారులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక శ్రీసత్య సాయి హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ శేషు యాదవ్, ఆదిత్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్ రాజేంద్ర, శేఖర్ పాల్గొన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ చిన్నంనాయుడు, టౌన్ ఎస్ఐ ముకుందరావు, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ భాను తేజ, ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటరావు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రామారావు జెండా ఎగురవేశారు.

జి.సిగడాం : మండలంలో పలుచోట్ల ఘనంగా గణతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎన్.శ్రీకాంత్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ రామకృష్ణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వై.మధుసూదనరావు, మోడల్ స్కూల్, కెజిబివి, సంతవురిటి, బాతువ, దేవరవలస, సిగడాం హైస్కూళ్లలో హెచ్ఎంలు పతాకాన్ని ఆవిష్కరణ నిర్వహించారు. మండలంలోని అద్దానంపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు చేస్తూ అందరిని అలరించారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల వెంకటరమణ, జెడ్‌పిటిసి కాయల రమణ, ఎంఇఒ అరసాడ రవి, విఆర్ఒ, కార్యదర్శిలు పాల్గొన్నారు.

లావేరు: గణతంత్ర్య వేడుకలు లావేరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను తహశీల్దార్ ఎన్ని జోగారావు ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ పి.వెంకటారాజు జెండాను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయల వద్ద జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంఇఒ మురళీకృష్ణ, ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితులు రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి మీసాల శ్రీనువాసరావు, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల సిబ్బంది, విఆర్ఒలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలో పలు ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలల్లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టులో న్యాయమూర్తి జస్టిస్ బి.జ్యోత్స్న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేష్ రామానుజులు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ మీసాల మన్మధరావు జెండాను ఎగరువేశారు. కార్యక్రమంలో ఎంపిపి కిల్లి ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు. లోలుగు కెజిబివిలో ప్రిన్సిపాల్ ఆర్.సౌమ్య, శ్రీవేద పాఠశాలలో డైరెక్టర్ బోడ బాబూరావు, సిస్టమ్ కళాశాలలో కరస్పాండెంట్ మొదలవలస మోహనరావు, కింతలి, పొందూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు ఐ.మల్లేశ్వరరావు, జె.సునీత, పశువైద్యశాలలో పశువైద్యాధికారి డా.పి.ఎస్.జి.బాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఆమదాలవలస : పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి ఎస్. మణి జెండాను ఆవిష్కరించారు. ఎంపిడిఒ, తహశీల్దార్, పలు సచివాలయాలు, పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి, టిడిపి నాయకులు తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, సంపదరావు మురళి, పాతిన రమణ, న్యాయవాదులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పలాస: పలాస ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ జి.వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, డిటిలు వి గిరి, సునందా, రెవెన్యూ అధికారులు, విఆర్ఒలు, సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ వసంతకుమార్ జెండా ఆవిష్కరించారు. ఎంపిపి ఉంగ ప్రవీణ, మెట్ట వైకుంఠరావు, సిహెచ్ శ్రీనివాసరావు, కార్యాలయ ఎఒ అనురాధ తదితరులు పాల్గొన్నారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో సిఐ సూర్యనారాయణ, మదర్ థెరీసా పాఠశాలలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, పాఠశాల కరస్పాండెంట్ వజ్జ గంగా భవాని జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పలాస కోర్టులో ఇన్‌ఛార్జి జడ్జి హరిప్రియ ఆవిష్కరించారు. కెనరా బ్యాంక్ వద్ద వైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు భాస్కరరావు జెండా ఆవ్కిరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: మండలంలో గణతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ, తహశీల్దార్, పోలీస్‌స్టేషన్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని పెద్దపేట ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి కర్నెన దీప, ఎంపిడిఒ తిరుపతిరావు, ఎస్ఐ ప్రవల్లిక తదితరులు తదితరులు పాల్గొన్నారు.

కవిటి : బహుమతులు అందిస్తున్న విప్ అశోక్

జి.సిగడాం: జెండా ఆవిష్కరిస్తున్న ఎస్ఐ మధుసూదనరావు

లావేరు : జెండాను ఎగురవేస్తున్న తహశీల్దార్ జోగారావు

ఆమదాలవలస : కోర్టు ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి మణి

ఇచ్ఛాపురం: మాట్లాడుతున్న సిఐ చిన్నంనాయుడు

వజ్రపుకొత్తూరు : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ రమేష్ నాయుడు

రూ.2.12 కోట్లతో అభివృద్ధి పనులు

వజ్రపుకొత్తూరు: రూ.2.12 కోట్లతో కొండవూరు ఎంపిటిసి పరిధిలో రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎంపిటిసి సూల చిట్టిబాబు తెలిపారు. ఆదివారం రెయ్యిపాడులో జరుగుతున్న సిమెంట్ రహదారి పనులను ఆయన పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవతో రూ.1.50 కోట్లతో తేరపల్లి, రెయ్యిపాడు తారురోడ్డు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి గ్రామంలో సిమెంట్ రహదారుల నిర్మాణం పెద్దఎత్తున చేపడుతుందని తెలిపారు. కొండవూరు పంచాయతీలో రూ.31.50 లక్షలతో నాలుగు రహదారులను 765 మీటర్ల పొడవుతో నిర్మిస్తున్నారని తెలిపారు. రెయ్యిపాడు పంచాయతీ పరిధిలో నాలుగు సిమెంట్ రహదారులను రూ 27.6 లక్షలతో 915 మీటర్లు పొడవుతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సిమెంట్ రోడ్లు, తారురోడ్డు నిర్మాణంతో రెండు పంచాయతీలకు ఇతర గ్రామాలతో కనెక్టివిటీ పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శాంతారావు, కుమార్, రాజు, ఇంజినీరింగు సహాయకుడు కమలాకర్ తదితరులున్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంపిటిసి చిట్టిబాబు, నాయకులు

గ్రిగ్స్ పోటీల్లో కెజిబివి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- పొందూరు

ఆమదాలవలసలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన గ్రిగ్స్ పోటీల్లో పొందూరు మండలంలోని లోలుగు కెజిబివి విద్యార్థినులు ప్రతిభను ప్రదర్శించారు. వాలీబాల్ పోటీల్లో జూనియర్స్, సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే టెన్నీకాయిట్‌లో సీనియర్స్ ప్రథమస్థానం, జూనియర్స్ ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే జూనియర్స్ షాట్‌పుట్, డిస్కస్ త్రోలో డి.హాసిని ప్రథమ స్థానం, వై.జాహ్నవి రెండో స్థానంలో నిలిచింది. సీనియర్ షాట్‌పుట్‌లో కె.జానకి ప్రథమస్థానం, ఎన్.దనుశ్రీ రెండో స్థానంలో నిలిచారు. అలాగే సీనియర్ డిస్కస్ త్రోలో కె.జానకి ప్రథమ స్థానంలో నిలిచింది. గ్రిగ్స్ పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ రేజేటి సౌమ్య, వ్యాయామ ఉపాధ్యాయులు రూపవతి, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రశంసాపత్రాలతో విద్యార్థినులు, ప్రిన్సిపాల్ తదితరులు

గంజాయి అక్రమ రవాణాపై తనిఖీ

జి.సిగడాం: గంజాయి అక్రమ రవాణాపై నిఘా పెట్టామని ఎస్ఐ వై.మధుసూదనరావు అన్నారు. ఈ మేరకు మండలంలోని జి.సిగడాం, దవల పేట, వాండ్రంగి కూడళ్ల వద్ద డాగ్ స్క్వాడ్‌తో ఆది వారం విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ప్రధాన రోడ్లు, ఆర్‌టిసి బస్సులు, ప్రయివేటు వాహ నాలను నిలుపుదల చేసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ప్రజలు పోలీసు లకు సహ కరించి గంజాయిపై ఎటువంటి సమా చారం తెలి సినా తక్షణమే 100కి ఫోన్ చేయాలని కోరారు.

బూర్జ: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఉన్న షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టినట్టు ఎస్ఐ ప్రవల్లిక తెలిపారు. షాపుల్లో మద్యం, గంజాయి వంటి మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నారనే అనుమానంతో అన్ని షాపుల్లోనూ తనిఖీలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. మండలంలో ఎక్కడా మత్తు పదార్థాలు విక్రయాలు జరుపకుండా అరికట్టేందుకు అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్ఐ ప్రవల్లిక తెలిపారు.

జి.సిగడాం : తనిఖీ చేస్తున్న పోలీసులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సోంపేట: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ హరిబాబునాయుడు అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇటీవల సైబర్ నేరాలు అధికమయ్యాయని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్‌కాల్స్, సామాజిక మాధ్యమాల్లో పంపిస్తున్న లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. తమ బ్యాంకు వివరాలు ఇతరులతో చెప్పకూడదని సూచించారు. అలాగే అక్రమ మద్యం, నాటుసారా రవాణాపై పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఇటీవల యువతలో మాదకద్రవ్యాల వినియోగం ప్రభావం పడుతుందన్నారు. విద్యార్థి దశలో క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రామాల్లో అపరచిత వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని కోరారు.

సంక్రాంతి సంబరాల్లో గ్రీన్ ఆర్మీ

ప్రజాశక్తి, మందస

మండలం భావనాపురం పరిసర గ్రామాల్లో గిరిజనులకు పండ్లు దుస్తులు, చాక్లెట్లు పంచి గ్రీన్‌ఆర్మీ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రీన్‌ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ మాట్లాడుతూ సాంప్రదాయ, సంస్కృతి కొనసాగింపుగా జరుపుతున్న సంక్రాంతి పండగ గిరిజన గ్రామాల్లో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మందస నాయకులు గవ్వ భీమారావు, గిరిజన నాయకుడు సవర ధర్మారావు, ఉప సర్పంచ్ సవర గౌరీ, అంబలి కృష్ణారావు, ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు, గ్రీన్ ఆర్మీ సభ్యులు కె.నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపేటలో అన్నదానం

ప్రజాశక్తి- పొందూరు

మండలం రెడ్డిపేట (పుల్లాజీపేట)లో రామాలయం రెండవ వార్షికోత్సవం ఆదివారం పండితులు మూర్తిశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది యాత్రికులు తరలివచ్చారు. అలాగే తులసి పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హైడ్రా క్రేన్ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్:

శ్రీ కిల్లిపోలమ్మతల్లి హైడ్రా క్రేన్ అసోసియేషన్ సమావేశం స్థానిక తాజ్ రెస్టారెంట్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గిన్ని రామారావు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు క్రేను అద్దెలు కాంట్రాక్టర్ల దగ్గర ఉంచుకుంటున్నారని, మనమందరం ఒకతాటిపై ఉన్నప్పుడే కాంట్రాక్టర్లు అద్దెలు తగిన సమయంలో చెల్లిస్తారని లేదంటే కాంట్రాక్టర్లు నెలల కొద్ది తిప్పు తుంటారన్నారు. అలాగే క్రేన్ అద్దెలు కూడా స్థిరకరణ ధరపై వెళ్లాలన్నారు. పలు సమ స్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షణ్ముఖ రావు, కార్యదర్శి దశరథ, శేఖర్ తదితరులు ఉన్నారు.

కబడ్డీ కోర్టు నిర్మాణం

నౌపడ: సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు జనసేన నాయకులు జీరు భాస్కర్‌రెడ్డి కబడ్డీ కోర్టును నిర్మించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా హెచ్ఎం భాను ప్రకాష్ ఆధ్వర్యాన టిడిపి నాయకులు సుగ్గు శాంతి స్వరూప్‌రెడ్డి, కర్రి విష్ణుమూర్తి, వాడరేవు కృష్ణారావు, ఉపాధ్యాయ సిబ్బంది ఆదివారం ప్రారంభించారు. నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన భాస్కర్‌రెడ్డికి ఉపాధ్యాయులు, నాయకులు సన్మానించారు.

చంద్రయ్య మృతదేహం

వ్యక్తి హత్య

ఆమదాలవలస: శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలంలోని బొబ్బిలిపేటకు చెందిన గురుగుబెల్లి చంద్రయ్య (48) శనివారం రాత్రి హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం నగరంలో ఇంటర్మీడియట్ చదువుతున్న చంద్రయ్య కుమార్తె గ్రామానికి వచ్చేందుకు ఆమదాలవలసలో బస్సు దిగి తండ్రికి ఫోన్ చేసింది. కుమార్తెను తీసుకురావడానికి బయలుదేరిన చంద్రయ్య, కుమార్తె ఇంటికి చేరుకున్నా... రాత్రి పది గంటలైనా ఇంటికి రాలేదు. దీంతో భార్య ఈశ్వరమ్మ, కుటుంబ సభ్యులు, బంధువులు వెతకగా... గ్రామ సమీపంలోని చెరువు గట్టు ఎగువన ఉన్న పొలంలో మృతదేహం కనిపించింది. భార్య ఫిర్యాదు మేరకు శ్రీకాకుళం డిఎస్‌పి సిహెచ్.వివేకానంద, సిఐలు పి. సత్య నారాయణ, పైడపునాయుడు, ఆమదాలవలస ఎస్ఐ బాలరాజు క్లూస్ టీమ్‌తో కలిసి ఆదివారం ఉదయం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుని తలపై బలమైన గాయాలతో పాటు ఒంటిపైనా చిన్న చిన్న గాయాలు ఉండడంతో హత్య కేసుగా నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతానికి హత్యకు గల కారణాలు తెలియరాలేదని, పోస్టుమార్టం నివేదిక అనంతరం పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకుంటామని డిఎస్‌పి తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

నివాళ్లర్పించిన చింతాడ

వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ పూలమాల వేసి నివాళ్లర్పి ంచారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

గంజాయితో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలం మండపల్లి తోటూరు ఎల్‌సి గేట్ వద్ద ఒడిశా నుంచి అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి 3 కేజీల 200 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సిఐ మీసాల చిన్నం నాయడు తెలిపారు. ఆదివారం సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ వివరాలు తెలిపారు. రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో గల ఎం.తోటూరు ఎల్‌సి గేటు వద్ద ఇద్దరు పురుషులు, ఒక మహిళను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 3కేజీల 200 గ్రాముల గంజాయితో పాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక మోటారు సైకిల్‌ను రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురు వ్యక్తులు ఒడిశా రాష్ట్రంలో నూతన్ ఘడ గ్రామ పరిధిలో గల కొండ ప్రాంతాల్లో తెలియని వ్యక్తుల వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి మహ రాష్ట్ర రాష్ట్రంలో నితిత్ సంతోష్ జాదన్ అనే వ్యక్తికి ఇవ్వడానికి వెళ్తుండగా పట్టుబడ్డారన్నారు. గంజాయి సరఫరా చేసేవారిని పట్టుకోవడంలో క్రియా శీలకంగా వ్యవహరించిన పోలీసు సబ్బందిని ఎస్‌పి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారని సిఐ తెలిపారు. సమావేశంలో రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంజాయి నిందితులతో సిఐ చిన్నంనాయుడు

ఉదారత చాటిన శ్రీరామ యువ సేవా సంఘం

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

రణస్థలం రూరల్: మండలంలోని కోష్ట పంచాయతీ పల్లిపేటకు చెందిన శ్రీరామ యువసేవా సంఘం సభ్యులు ఉదారతను చాటుకున్నారు. ఇటీవల ప్రజాశక్తి దినపత్రికలో 'బ్రెయిన్ కేన్సర్‌తో చిన్నారి పోరాటం' అనే శీర్షిక రావటంతో వారు స్పందించి నెలివాడ గ్రామానికి చెందిన ఎందువ అప్పలనాయుడు, దమయంతిల కుమారుడు వర్ధన్‌బాబు బ్రెయిన్ కేన్సర్‌తో బాధపడుతున్నాడనే విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను గమనించి వారికి శ్రీరామ యువసేవా సంఘం తరఫున ఆదివారం రూ.40 వేలు నెలివాడ సర్పంచ్ పతివాడ శ్రీరాములు ద్వారా వర్ధన్ తల్లిదండ్రులుకు అందించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పల్లె పాపరాజు, సభ్యులు శ్రీనివాసరావు, రమేష్, అప్పల సూర్యనారాయణ, దుర్గారావు, సూర్య, అప్పారావు తదితరులున్నారు.

అలాగే రణస్థలం మండలానికి చెందిన ప్రముఖ యూట్యూబర్ అరే మావ టీం రమణ తన దాతృత్వాన్ని చాటుకుని వెంటనే తనవంతు సాయంగా రూ.30 వేలు తన టీంతో కలిసి బాధిత బాలుడి కుటుంబానికి అందజేశారు. నెలివాడ గ్రామ టిడిపి యువత మూడు రోజుల్లోనే రూ.36 వేలు కలెక్షన్ చేసి బాలుడు కుటుంబానికి టిడిపి మండల నాయ కులు, పిసిని పంచాయతీ మాజీ సర్పంచ్ రెడ్డి పెంటన్నాయుడు చేతుల మీదుగా అంద జేశారు. ఈ సందర్భంగా వర్ధన్ తల్లిదండ్రులు ప్రజాశక్తి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. సహాయం అందించే దాతలు ఫోన్ నంబర్ 9573481373 కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సహాయం అందించాలని కోరారు.


ఆర్థికసాయం అందజేస్తున్న సంఘ సభ్యులు

రక్తదానం చేస్తున్న దాతలు

రక్తదాతలు ప్రాణదాతలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

రక్తదాన చేసి ప్రాణాపాయం నుంచి కాపాడాలని అభయ యవజన సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా ఆస్పత్రిలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటా జనవరి 26, ఆగస్టు 15న రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముందుగా ఈ శిబిరాన్ని అభయం సేవా సంఘం సెక్రటరీ లాడె కామేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లిపెద్ది మధు, సంఘ సభ్యులు అద్దాల వీరభద్రాచారి, ధర్మవరపు పూర్ణచారి, జోగి ఆదినారాయణ, పూజారి శ్రీనివాస్, మెట్ట సతీష్, సీమ ప్రదీప్, నర్సింగ్ సూపరింటెండెంట్ నీలవేణి, హెడ్ సిస్టర్స్ అరుంధతి, జయ, మంజు తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న వినోద్ కుమార్

వినోద్‌కుమార్ పాణిగ్రహి అభినందనలు

సోంపేట: బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉప కోశాధికారిగా మండలంలోని గొల్లగండికి చెందిన శ్రీమర్ల పోలమ్మతల్లి ఆలయం అర్చకులు వినోద్ కుమార్ పాణిగ్రహి ఎన్నికయ్యారు. ఈ మేరకు విజయవాడ లబ్బీపేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వినోద్ కుమార్‌ని ఎన్నుకున్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టిడిపి ఉపాధ్యక్షులు వేమురి ఆనంద సూర్య, అధ్యక్షులు దుర్వాసుల రామశాస్త్రి, వ్యవస్థాపక సుసర్ల హరిలు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం అధ్యక్షులు రువాసుల రామశాస్త్రి, బ్రాహ్మణులు, ఒరియా బ్రాహ్మణ తాలూకా సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

వైసిపి పట్టణ అధ్యక్షునిగా గోపి

గోపికి స్వీట్ తినిపిస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వైసిపి పట్టణ అధ్యక్షునిగా శిష్టు గోపీని ఎంపిక చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను వైసిపి అధిష్టానం ప్రకటించిందని శిష్టు గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి బలోపేతం చేసేందుకు నా వంతుగా కృషి చేస్తానని చెప్పారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కట్టుబడి ఉంటానని, తనకు పట్టణ అధ్యక్షుడుగా ఎంపిక చేసేందుకు సహకరించిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.

క్లస్టర్లుగా ఆరు పాఠశాలలు

ప్రజాశక్తి- టెక్కలి

ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యాన నిర్వర్తిస్తున్న పాఠశాలల సముదాయాలను మార్చాలన్న విద్యాశాఖ ఉద్దేశం మేరకు మండలంలోని సంఖ్యను కుదించారు. టెక్కలి మండలంలో పది ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం మేరకు పాఠశాలల సముదాయాల క్లస్టర్లను ఆరుగా గుర్తించారు. మండలంలోని నర్సింగపల్లి, సీతాపురం, చాకిపల్లి, రావివలస జిల్లా పరిషత్ ఉన్నత, పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆరు క్లస్టర్లుగా గుర్తించారు. గుర్తించిన పాఠశాలల్లో సముదాయాలకు అనుకూలంగా ఉన్న వసతుల మేరకు క్లస్టర్లను గుర్తించారు. విద్యాశాఖ నిబంధనల మేరకు వీటిల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలు ఉన్నాయా? లేవా? అనే దానిపై కమిటీ పర్యవేక్షించి నివేదిక అందజేయనుంది. కమిటీలో విద్యాశాఖాధికారితో పాటు ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, క్లస్టర్‌గా గుర్తింపు పొందిన పాఠశాల ఉన్న ప్రదేశంలో ఉన్న సర్పంచ్ ఆయా పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్లతో కూడిన కమిటీ క్లస్టర్లను పర్యవేక్షించి పరిశీలించనుంది. ఈమేరకు వారు ఇచ్చిన నివేదిక మేరకు క్లస్టర్‌ను కొనసాగించాలా? లేక మార్చాలా? అనే నిర్ణయం కమిటీ నిర్ణయించనుంది. ప్రస్తుతానికి గుర్తించిన క్లస్టర్లు పట్టణ కేంద్రానికి అనుకూలంగా సమీపంలో ఉన్న పాఠశాలలు ఉండడంతో వాటినే వినియోగించవచ్చునని పలువురు భావిస్తున్నారు. క్లస్టర్ విధానం వల్ల మండలంలో ఆరు పాఠశాలలు ఎంపిక కావడం విశేషం.

ఆరంభ శూరత్వమే

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి మేజర్ పంచాయతీ పరిదిలోని పలు వీధుల్లోను, రోడ్లపై సంచరిస్తున్న పశువులను నిరోధించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గోశాల నిర్వహణ ఆరంభ శూరత్వంగానే మిగిలిపోయాయి. దీంతో అధికారుల పనితీరుపై పలువురు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పరిధిలోని పలు మార్గాల్లోను, వీధుల్లోను, జాతీయ రహదారిపై, ప్రధాన మార్గాల్లో పశువుల సంచారం అధికంగా ఉండేంది. వీటి సంచారం వల్ల ప్రయాణికులు, వాహనదారులు, పాదచారులు పలు అవస్థలకు గురవుతుండేవారు. యథేచ్ఛగా రోడ్లపై సంచరించే పశువులు ఒక్కొక్క సారి వాహనదారులపైకి దూసుకొచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఇందుకోసం రూ.5

జాతీయ రహదారిపై సేద తీరుతున్న పశువులు

లక్షలు వెచ్చింది గోశాలలను నిర్మించడం, దానిని మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. అయితే గోశాల నిర్వహణ మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయింది. ప్రారంభించిన రెండు, మూడు రోజుల వరకే దానిని వినియోగించుకున్న పంచాయతీ అధికారులు తర్వాత వాటి నిర్వహణ గాలికి వదిలేశారు. దీంతో మరలా యథావిధిగానే పశువుల సంచారం రోడ్లపై అధికమయ్యాయి.

సమస్యలు పరిష్కరించాలని వినతి

విప్ అశోక్‌ను సన్మానిస్తున్న బైక్ మెకానిక్‌లు

ప్రజాశక్తి- కవిటి

ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలకు పరిష్కార మార్గం చూపించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం బైక్ మెకానిక్ సంఘం కోరింది. ఈ మేరకు ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను ఆదివారం కలిసిన సంఘం సభ్యులు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో బైక్ మెకానిక్ వృత్తిపై ఆధారపడి సుమారు నాలుగువందల కుటుంబాలు ఉన్నాయని, వీరికి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదరణ లభించడం లేదని తెలిపారు. నిరంతరం వృత్తిరీత్యా ప్రయాణించే తమకు ప్రమాద బీమా వర్తింపజేసి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా తమ పిల్లల పైచదువులకు రాయితీలు కల్పించి, నియోజకవర్గ బైక్ మెకానిక్ సంఘం భవనం కోసం స్థలం కేటాయించి భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు. అనంతరం తమ సంఘం తరపున విప్ అశోక్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బైక్ మెకానిక్‌లు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

నౌపడ : సంతబొమ్మాళి మండలం ఇజ్జవరానికి చెందిన దుక్క భాగ్యరెడ్డి బిఎస్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా నోట్ పుస్తకాలునాదివారం పంపిణీ చేశారు. నౌపడ సాల్ట్ ఇండస్ట్రీ పరిధిలోని సండిపేట రాజపురం, మూలపేట, జగన్నాథపురం, నౌపడ సీతానగరం విద్యార్థులకు నేరుగా అందజేశారు. కార్యక్రమంలో దుక్క చంద్రారెడ్డి, సరోజనమ్మ, శ్రీనివాస్, సాహు రామారావు, ఆయా

నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న సభ్యులు

పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి పద్మ

వంటశాల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- కవిటి

పటిష్టమైన విద్యా విధానం అమలు చేయడానికి పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించడం తప్పనిసరని ఎంపిపి కడియాల పద్మ అన్నారు. మండలంలోని బెలగాంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మండల పరిషత్ నిధులు రూ.లక్షతో వంటశాల నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. అ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ హయాంలో అధిక ప్రాధాన్యత కల్పించినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి సంతోష్ పట్నాయక్, మణిచందర్, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ వై.నీలయ్య పాల్గొన్నారు.

లైఫ్ ఫ్యూయల్ సర్వీసెస్ ప్రారంభం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని బలగలో లైఫ్‌ఫ్యూయల్ సర్వీసెస్ సంస్థను నెహ్రు యువకేంద్రం కో-ఆర్డినేటర్ వెంకట ఉజ్వల్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉషాడెంటల్ ఎండి పొడుగు కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో శివ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న విప్ అశోక్

బాలయ్య అభిమానుల సంబరాలు

ప్రజాశక్తి- కవిటి

సినీనటుడు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించడంపై బాలకృష్ణ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రామయ్యపుట్టుగలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాత్రి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాలం అశోక్ మాట్లాడుతూ సినీ రంగంలో విశేష ఆదరాభిమానాలు ఉన్న బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రకటించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

టెక్కలి : సినీనటుడు నందమూరి బాలకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడంపై టెక్కలి సుదర్శన థియేటర్ ఉజమాని సత్తారు వెంకటరమణ, మేనేజర్ బాలకృష్ణలు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. మంచి కళాకారునికి గుర్తింపు ఉందని, నటుడుగా బాలకృష్ణ నేటి నటులకు ఆదర్శప్రాయుడని అన్నారు.